# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 49 | మంగళవారం, 05 నవంబర్ 2024 | పేజీలు: 07 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## ప్రేమించడం లేదని యువతిపై కత్తితో దాడి

- మెదక్ లో ప్రేమోన్మాది ఘాతుకం
- యువతిని ఆస్పత్రికి తరలింపు
- నిందితుడు బెంగళూరుకు చెందిన చేతన్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

02



## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

- పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయాలని పోరుబాట
- సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నం
- వారిని అడ్డుకున్న పోలీసులు.. మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నేతలు
- పీఎస్ ఎదుట, రోడ్డుపై బైఠాయించి నిరసన
- పుస్తెలు అమ్మి, అప్పులు తెచ్చి పనులు చేశారు: హరీశ్ రావు
- బిల్లులన్నీ చెల్లిస్తమన్న కాంగ్రెస్ మాట తప్పింది: బండి సంజయ్
- సర్పంచ్‌లకు మార్చిలోగా బకాయిలు చెల్లిస్తాం: మంత్రి పొన్నం

02




## ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులపై బీజేపీ కసరత్తు

- మూడు స్థానాలపై కమలనాథులు కన్ను
- ప్రైవేట్ విద్యాసంస్థల అధినేత వైపే పార్టీ మొగ్గు

02

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు రావొద్దు

- రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేకాధికారుల నియామకం
- 8న మూసీ వెంట సీఎం పాదయాత్ర
- స్టూడెంట్స్ పార్టీల నేతల మాటలు నమ్మొద్దు
- విద్యార్థులతో సీఎం ఇష్టాగోష్టి





**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**

ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు రాకుండా, సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. 'కొనుగోళ్ల ప్రక్రియ ఎలా కొనసాగుతోంది? ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా?'అని ఆరా తీశారు. కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అధికారులు అప్రమత్తంగా

మిగతా 2లో..

# ఏడాది పాలనలో పదేళ్ల విధ్వంసం

## గాంధీ భవన్‌కు కాదు..

- ప్రజల దగ్గరకు రాహుల్ వచ్చే దమ్ముందా?
- మాజీ మంత్రి కేటీఆర్
- ప్రజలను మోసం చేసినందుకు సారీ చెప్పి తెలంగాణకు రా
- హింసించే పులకేశిలా సీఎం రేవంత్ తయారైండు
- బ్లాక్‌మెయిల్ రేవంత్‌తో రాష్ట్రం పదేళ్లు వెనక్కి
- మీ చిత్రగుప్తుడి చిట్టా అంతా ఉంది
- పోలీసులను పోలీసులతోనే కొట్టించిన ఘనత మీకే
- ఏడాదిలోనే అన్ని వర్గాలను రోడ్డెక్కించారు
- జవాబు చెప్తావా ఢిల్లీ బాబు అంటూ రాహుల్ గాంధీకి లేఖ

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోకి అడుగుపెట్టకముందే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మాజీ మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. ఆ లేఖలో పది నెలల్లో రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసం..

మిగతా 2లో..



# ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టిపెట్టాలి

- ప్రజలపై భారం పడకుండా చూడాలి
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు
- ఆదాయ వనరుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**

ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టిపెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జాయింట్ వెంచర్లలో వివాదాలు పరిష్కరించి ఆదాయం పెంచాలన్నారు. దీని కోసం ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు

మిగతా 2లో..

# గరిష్ఠ ధరకు పంటను విక్రయించుకోవాలి

- ఒక్కరోజే 3400 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణలో పత్తి సేకరణ ప్రక్రియ వేగవంతమవుతోంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సీసీఐ అధికారులు 105 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఒక్క రోజే 1474 మంది రైతుల నుంచి 3400 టన్నుల పత్తి కొనుగోళ్లు జరిపినట్లు

మిగతా 2లో..



# కులగణనకు డెడికేషన్ కమిషన్

- ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావు
- సెక్రటరీగా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ బీ సైదులు నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- హైకోర్టు ఆదేశాలతో
- కమిషన్ ఏర్పాటు
- నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని సర్కార్ ఆర్డర్స్



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు కులగణన కోసం డెడికేషన్ కమిషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిషన్ ఛైర్మన్‌గా

మిగతా 2లో..



## మూసీ మురికి ప్రజలను పీడిస్తుంది

- ప్రతిపక్షాలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

02



## నేడు రాష్ట్రానికి రాహుల్ గాంధీ

02



## ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టిపెట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చెప్పారు. డిప్యూటీ సీఎం అధ్యక్షతన ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక, పురపాలక, రెవెన్యూ, పరిశ్రమలు, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన పురపాలక, గృహనిర్మాణ, న్యాయశాఖల కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేయాలని భట్టి సూచించారు. సమస్యకు పరిష్కారం చూపేలా వారం రోజుల్లోగా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. తమకు ప్రోత్సాహకాలు అందిస్తే నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు వెళ్తామని కాలుష్యకారక పరిశ్రమల నిర్వాహకులు మంత్రివర్గ ఉపసంఘానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. ఈ విజ్ఞప్తులు పరిశీలించి వారు ఓఆర్ఆర్ బయట పరిశ్రమలు స్థాపించుకునేలా సహకరించి, ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




## గరిష్ఠ ధరకుపంటను విక్రయించుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట చేతికొచ్చి మార్కెట్‌కు వస్తున్న నేపథ్యంలో 1472 మంది రైతుల నుంచి 2724 టన్నుల పత్తి కొనుగోళ్లు జరిగాయి. నిన్న మంత్రి తుమ్మల సీసీఐ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దీంతో పత్తి కొనుగోళ్లు ఊపందుకున్నాయి. క్షేత్రస్థాయిలో రైతులందరూ తమ పత్తి పంటను ప్రైవేట్ సంస్థలకు తక్కువ మద్దతు ధరకు విక్రయించి నష్టపోవద్దని మంత్రి సూచించారు. మార్కెటింగ్ శాఖ తీసుకొచ్చిన వాట్సప్ యాప్ ద్వారా దగ్గరలో కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకొని, అక్కడ గరిష్ఠ మద్దతు ధరకు పంటను విక్రయించుకోవాలని సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు రావొద్దు

**(మొదటి పేజీ తరువాయి)**



అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హైదరాబాద్ మినహా మిగతా 9 ఉమ్మడి జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసిందే. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకొని రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**యాదాద్రిలో పూజలు.. పాదయాత్ర**

ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. మంత్రి కోమటిరెడ్డితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు చర్చించారు.

**భట్టి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం**

నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఖజానాకు అదనపు నిధుల సమీకరణపై సమావేశంలో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో ఉపసంఘం చర్చలు సాగాయి.

**విద్యార్థులతో ముఖాముఖి..**

గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. విద్యార్థులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. యువజన సంఘాలు బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా చొరవ చూపాలి. స్కూల్స్, కాలేజీల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గాలి. ఇది యువతపై ఉన్న అతి పెద్ద బాధ్యత. యువతరం విద్యను నిర్లక్ష్యం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ లాంటివి పెను ప్రమాదకరం. అలాంటి వ్యసనాల బారిన పడొద్దు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. కొన్ని రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే విధంగా చేసే ప్రకటనలు నమ్మొద్దు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నత చదువులు చదవాలి.. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి" అని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# కులగణనకు డెడికేషన్ కమిషన్

**(మొదటి పేజీ తరువాయి)**



విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వేంకటేశ్వరరావును నియమించింది. కమిషన్ ఏర్పాటు చేస్తూ బీసీ కులగణనపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. దీని ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే సంక్రాంతి లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది. అయితే కులగణన తర్వాతే ఎన్నికలు జోలికి పోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు డెడికేషన్ కమిషన్‌ను నియమించి నెల రోజుల లోపు నివేదిక ఇవ్వాలని గడువు విధించింది.

రేపటి నుంచి కుల సర్వే ప్రారంభం..

రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం స్పష్టం చేశారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నేటిలోగా ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కీలకమైన అంశాల్లో ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు ఉండవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను ఆదేశించారు.

# ప్రేమించడం లేదని యువతిపై కత్తితో దాడి

**ప్రజాస్వరం, మెదక్:**

డిగ్రీ విద్యార్థినిపై పట్టపగలే ఓ ప్రేమోన్మాది కత్తితో విచక్షణారహితంగా దాడికి పాల్పడిన విషాద ఘటన మెదక్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన దివ్యవాణి ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసేందుకు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చింది. మెదక్ పక్కనే ఉన్న అవుసులపల్లి గ్రామంలో బంధువుల వద్ద ఉంటూ పరీక్షలు రాస్తోంది. అయితే, కొన్నాళ్ల నుంచి దివ్యవాణిని బెంగళూరుకు చెందిన చేతన్ అనే యువకుడు ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. తన ప్రేమను అంగీకరించలేదన్న కోపంతో యువతిపై కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం పరీక్ష రాసేందుకు వెళ్తున్న దివ్యవాణి వద్దకు వెళ్లిన చేతన్ మొదట ఆమె చేతిలో ఉన్న మొబైల్ ఫోన్‌ను పగలగొట్టాడు. అనంతరం తన వెంట తీసుకొవచ్చిన కత్తితో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దుర్ఘటనలో యువతి చేతికి తీవ్ర గాయం కాగా.. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న మెదక్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్రంలో ప్రతి గ్రామంలో గత ఐదేళ్లలో సర్పంచులు రూ. 5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేశారు. కొంత ప్రభుత్వం నుంచి డబ్బులు వచ్చాయి. మరికొంత గ్రామ సర్పంచులు కలిపి అభివృద్ధి పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా.. బిల్లులు మాత్రం రాలేదు. దీంతో చాలామంది సర్పంచులు అప్పులపాలయ్యారు. పెండింగ్ బిల్లుల కోసం రోడ్డెక్కారు. ఇన్నాళ్లు పెండింగ్ బిల్లుల కోసం మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేపట్టారు. కానీ.. ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ, ప్రకటన రాలేదు. దీంతో వారి ఆందోళనను రాజధానికి షిఫ్ట్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చారు. పోరుబాట నేపథ్యంలో.. మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఎలాగోలా పోలీసుల నుంచి తప్పించుకొని కొందరు సర్పంచులు హైదరాబాద్ వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని ప్రయత్నించారు. రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి పెండింగ్ బకాయిలు చెల్లించాలని విజ్ఞాపన పత్రం ఇవ్వాలనుకున్న మాజీ సర్పంచులను.. పోలీసులు అరెస్టు చేశారు. బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో బిల్లులు చెల్లించాలని సీఎం, గవర్నర్ సహా అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా



పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు.

అరెస్టులను ఖండించిన హరీశ్ రావు, బండి సంజయ్.. వారి అరెస్ట్‌లను మాజీ మంత్రి హరీశ్ రావు ఖండించారు. అరెస్ట్ అయినవారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, , వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మాజీ సర్పంచ్‌ల అరెస్టులను, అక్రమ నిర్బంధాలను తీవ్రంగా ఖండించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడమేంటని ప్రశ్నించారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా అని నిలదీశారు. పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేపట్టిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో ఆందోళనలను అణచివేయాలని చూడటం అవివేకమన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: మంత్రి పొన్నం**

తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వందఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

# ఏడాది పాలనలో పదేళ్ల విధ్వంసం

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**



రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని మండిపడ్డారు. 'తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో పదేళ్ల విధ్వంసం జరిగింది. తెలంగాణ ప్రజలు పిలిస్తే క్షణాల్లో వస్తానన్న రాహుల్ గాంధీ ఇన్నాళ్లు ఎక్కడ దాక్కున్నారు?' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'గాంధీ భవన్‌కు కాదు ప్రజల దగ్గరకు వెళ్లే దమ్ముందా? ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో మోసం చేసినందుకు తెలంగాణ ప్రజలకు ముందు క్షమాపణ చెప్పు' అని కేటీఆర్ సవాల్ విసిరారు. ఏడాదిలోనే అన్ని వర్గాలను రోడ్డెక్కించిన ఘనత మీ ప్రభుత్వానిదేనని తెలిపారు. 'సబ్బండ వర్గాలను మోసం, నయవంచనకు గురి చేసిన పాపంలో ప్రధాన పాత్ర మీదే. మీ వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంతా ఉన్నాయి. పులకేసి మాదిరిగా మీ ముఖ్యమంత్రి ప్రజలను హింసిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? రాహుల్ గాంధీకి దమ్ముంటే హైడ్రా.. మూసీ బాధితులకు వద్దకు వెళ్లాలి. మీ చేతగాని పాలనతో రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల ఉసురు పోసుకున్నారు' అని కేటీఆర్ దుమ్మెత్తిపోశారు.

**సబ్బండ వర్గాలను మోసం చేసిన ఘనత..**

'పార్టీ ఫిరాయింపులతో రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న మీ ముఖ్యమంత్రికి ఎందుకు అండగా ఉన్నారు?' అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'మీ అనుమతితోనే అదానీతో దోస్తీ, మూసీ ప్రాజెక్ట్ చేపడుతున్నారు. అభివృద్ధి పథంలో ఉన్న తెలంగాణను అవినీతి తెలంగాణాగా మార్చారు. తెలంగాణ ప్రజల తరపున అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి' కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారం కోసం హామీలిచ్చి సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ తరపున తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీకి పచ్చగా ఉన్న తెలంగాణ మీ ఏడాది పాలనలోనే ఎలా వందేళ్ల విధ్వంసానికి గురైందో గుర్తు చేస్తున్నా' అంటూ కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పది నెలల పాలనలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా అన్ని వర్గాలను నయవంచనకు గురిచేశారని వాపోయారు.

# నేడు రాష్ట్రానికి రాహుల్ గాంధీ

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ నేడు హైదరాబాద్ రానున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన ప్రక్రియకు శ్రీకారం చుట్టుబోతోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ వేదికగా బోయిన్‌పల్లిలోని గాంధీ నాలెడ్జ్ సెంటర్‌లో కులగణన పై సంప్రదింపుల సదస్సును మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. సాయంత్రం 4 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్న ఆయన అక్కడి నుంచి బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రానికి చేరుకుంటారు. అక్కడ పార్టీ నేతలు, విద్యావేత్తలతో సమావేశమై కులగణనపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. ఈ సమావేశానికి దాదాపు 400 మందికి ఆహ్వానం అందినట్లు సమాచారం. కాస్ట్ సెన్సెస్‌ను ఎలా అమలు చేయాలనే దానిపై మేధావులు, సీనియర్లతో చర్చిస్తారని తెలుస్తోంది.

# మూసీ మురికి ప్రజలను పీడిస్తుంది

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**




నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు కోటిన్నర మంది జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన మూసీ ప్రక్షాళనను అన్యాయంగా అడ్డుకొని తమను బద్నాం చేయాలని చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విపక్షాలపై మండిపడ్డారు. అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని, లేదంటే మూసీ మురికి ప్రజలను మరింత పీడిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే ఇక రాజకీయాల్లో కొనసాగడం వృథా అన్నారు. కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ఆ నదుల నీళ్లతో వ్యవసాయం చేస్తుంటే మూసీ పరీవాహక ప్రాంతంలోని నల్గొండ ప్రజలు మురికి నీటిని ఎందుకు వాడుకోవాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళన కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని విమర్శించారు. దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు కాళ్లు, చేతులు వంకరలు పోయి, క్యాన్సర్ వంటి జబ్బులతో చచ్చిపోతుంటే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులపై బీజేపీ కసరత్తు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**




తెలంగాణలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలపై కమలం పార్టీ దృష్టి సారించింది. త్వరలో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై బీజేపీ చేపట్టిన కసరత్తు ముగిసినట్లు తెలుస్తోంది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ విద్యాసంస్థల అధినేత వైపే పార్టీ మొగ్గు చూపినట్లు సమాచారం. కమలం పార్టీ నేతలు కూడా బిగ్‌షాట్ విషయంలో సుముఖంగా ఉన్నారట. కరీంనగర్‌ఆదిలాబాద్‌నిజామాబాద్‌మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు మాత్రం ఆశావహుల పోటీ విపరీతంగా ఉంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి మెదక్ జిల్లాకు చెందిన గోదావరి అంజిరెడ్డి, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రఘునాథరావుతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌రావ్ ప్రధానంగా రేసులో ఉన్నారు. గోదావరి అంజిరెడ్డి, రఘునాథరావు ఈ సీటు కోసం గట్టిగా ప్రయత్నాలు కూడా చేస్తున్నారని పార్టీలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. రేసులో ఉన్నవారి పలుకుబడి, ఆర్థిక స్థితిగతులను అంచనా వేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని పార్టీ అధిష్ఠానం కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కరీంనగర్‌ఆదిలాబాద్‌నిజామాబాద్‌మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి గతంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మామిడి సుధాకర్ రెడ్డి, విద్యా సంస్థల అధినేత మల్క కొమురయ్య పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ టీచర్స్ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డికి అవకాశం ఇచ్చామని, మరోసారి కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన వారికే కేటాయిస్తే విమర్శలు వచ్చే అవకాశముందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

**లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు...**

లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు సాధించిన బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలపై కమలనాథులు కన్నేశారు. తెలంగాణలో వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అందులో రెండు టీచర్, ఒకటి గ్రాడ్యుయేట్ స్థానాలు ఉన్నాయి. వాటి కోసం ఇప్పటికే ఓటర్ల నమోదు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. కరీంనగర్‌ఆదిలాబాద్‌నిజామాబాద్‌మెదక్ టీచర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలు. వరంగల్‌ఖమ్మంనల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికీ ఎన్నిక జరగాల్సి ఉంది. కరీంనగర్‌ఆదిలాబాద్‌మెదక్‌నిజామాబాద్ జిల్లాల్లో తమకు గట్టి పట్టుందని, ఆ రెండు సీట్లలో ఎలాగైనా పాగా వేయాలని బీజేపీ పక్కా ప్రణాళికలు రచిస్తోంది. పట్టున్న చోట 10 మందికిపైగా ఆశవహులు ఉంటే.. వరంగల్‌ఖమ్మంనల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ టికెట్‌కు మాత్రం పోటీ పెద్దగా లేదు. ఈ స్థానం కోసం ఉపాధ్యాయ సంఘం లీడర్‌గా పని చేసిన వ్యక్తితో పాటు సంఘ్ పరివార్‌కు చెందిన మరో టీచర్ పోటీ పడుతున్నారట. పీఆర్టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సర్వోత్తమ్ రెడ్డి, సంఘ్ పరివార్‌కు చెందిన టీపీయూఎస్ నాయకుడు సాయిరెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. మరి బీజేపీ నేతలు రచిస్తున్న వ్యూహాలు ఫలిస్తాయా ? లేదా? అన్నది వేచి చూడాల్సిందే..!

# సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకం




- ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**మెదక్ నవంబర్ 04 (ప్రజా స్వరం) :** సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో గ్రంథాలయాలది కీలకపాత్ర అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మెదక్ గ్రంథాలయ చైర్మన్‌గా చిలుముల సుహాసినిరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా గ్రంథాలయ చైర్మన్‌ను చిలుముల సుహాసినిరెడ్డి మంత్రి సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ నూతనంగా గ్రంథాలయ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసినిరెడ్డి వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దామోదర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనన్నారు. మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఒక పుస్తకంతోనే సమాజ మార్పు సంతరించుకుంటుందన్నారు. ప్రతి వ్యక్తిని జీవితంలో ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్‌ఫోన్‌లకు బానిసలై పుస్తకాలు చదివేవారు కనపడటం లేదన్నారు. ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమన్నారు. సంస్కారం లేని విద్య గుడ్డివిద్యాని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటున్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావనలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందన్నారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ



పుత్రుడు కావాలనదే తన తపన అని, లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం, ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషమన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలన్నారు. రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే తన భవిష్యత్తు తన కుటుంబం తన పిల్లల భవిష్యత్తు రాబోయే ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని, సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతిలో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు. అలాంటి మార్పునకు పునాది పుస్తకం అని చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు, ఇంగ్లీష్ ఉర్దూ మన లైఫ్ లైబ్రరీలో చదువుకోవడానికి ఉంచుతున్నామన్నారు. గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన చిలుమల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యావంతులు చేసి



నప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్రచ్చను స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారన్నారు. గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాల్లో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రి సలహాలు సూచనలతో ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నర్సపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవులు రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయగౌడ్, డీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల దాహాన్ని తీర్చిన కాంగ్రెస్ నేత విద్యాకర్

**జగదేవ్‌పూర్, నవంబర్ 4 (ప్రజా స్వరం) :** జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ రెండో వార్డులో కాలనీలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో వారి అవస్థలు చూడలేక గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల విద్యాకర్ బోరు వేపించిన బోర్‌కు సంబంధించిన సామాగ్రి అందజేసి బోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి నల్లలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున బోర్ వేయించినట్టు తెలిపారు. అలాగే వారిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



## రైతు బీమా ప్రొసీడింగ్ అందజేత



**గజ్వేల్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతు బీమా 5 లక్షల రూపాయలు ప్రొసీడింగ్‌లను బోగారి సునీత అనే రైతు చనిపోవడంతో ఆమె భర్త తనీష్‌కుమార్‌కు అదే గ్రామానికి చెందిన భోగిని అనిత చనిపోయినందుకు భర్త బోయిని కనకయ్యకు రూ.5లక్షల రైతు బీమా ప్రొసీడింగ్‌ను అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ రామగౌడ్, కర్ణాకర్‌రెడ్డి, నర్సాగౌడ్, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్‌రెడ్డి, అంజాగౌడ్, బాలరాజ్‌గౌడ్, రామచంద్రరెడ్డి, మంద నర్సింహులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చేసిన తప్పులు కాంగ్రెస్‌కు అంటగడుతారా?



**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్**

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :** బీఆర్ఎస్ పదేండ్ల హయాంలో కేసీఆర్ చేసిన పాపాలన్నింటిని హరీశ్‌రావు కాంగ్రెస్‌కు అంట గడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. కేసీఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నించని ఆయన ప్రస్తుతం ఆ తప్పులన్నింటిని సీఎం రేవంత్‌రెడ్డిపై వేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు సొంత డబ్బు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేయగా, ఆ మంచి పనులను బీఆర్ఎస్ ఖాతాలో వేసుకున్నప్పటికీ నిధులు మాత్రం మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. అప్పుల పాలై కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ సర్పంచుల బిల్లులు కేసీఆర్ చెల్లించలేదని, ఈ విషయం తాజా మాజీ సర్పంచులకు తెలియంది కాదన్నారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని కేసీఆర్ తన హయాంలో టీచర్ల పదవీకాలం పెంచగా, ప్రస్తుతం వారు ఒక్కొక్కరుగా పదవీ విరమణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ పాపం కూడా తమపై వెయ్యడం ద్వారా నత్త కూడా నవ్వుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానా దోచుకున్న కేసీఆర్ కేటీఆర్ హరీశ్‌రావు కవితలు పెద్దపెద్ద ఫాం హౌజ్‌లు కట్టుకోగా, ఉద్యమ కాలంలో డొక్కు స్కూటర్, ప్లాస్టిక్ చెప్పులతో తిరిగిన హరీశ్‌రావు తన భార్య శ్రీనిజ పేరిట పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ ఘనకార్యంతో రాష్ట్రం అప్పుల పాలు కాగా, ప్రస్తుతం ఆ అప్పులు తీర్చడానికే మళ్లీ అప్పులు చేయడం, రాష్ట్ర ఆదాయం వెచ్చించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తమ తప్పిదాలు ఇతరులపై నెట్టకుండా ఆత్మ విమర్శ చేసుకోవాలని, తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల ఫలితంగా ప్రజలు బుద్ధి చెప్పినట్లు ఇప్పటికైనా గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. అవసరమున్న ప్రతిచోట ధాన్యం, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

- మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**తూప్రాన్, నవంబర్ 4, ప్రజాస్వరం :** గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రతాప్‌రెడ్డి పర్యటించారు. ఇటీవల మరణించిన వడ్డే రాజు కుటుంబాన్ని అలాగే ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూరి గుడిసె దగ్ధమైన ఎర్ర భూదమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం రోడ్లపై రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి మారకుంటే జాతీయ రహదారులపై రైతులు పండించిన ధాన్యంతో రాస్తారోకో చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ గోపీనాయక్, నాయకులు చంద్రం, స్వామి, బాబు, సత్యం, రాజు, పరమేశ్వర్, కృష్ణ, యాదగిరి, సాయిలు, జముల నాయక్, శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి






**తూప్రాన్, నవంబర్ 4, ప్రజాస్వరం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తూప్రా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ ఆఫీసులో స్కూల్ ఎస్జీటీ టీచర్లకు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలకుచ, అంగన్‌వాడీ టీచర్లకు ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించబడే సర్వేలో పాటించాల్సిన నియమ నిబంధనలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఏంఆర్‌వో విజయలక్ష్మి, ఎంఈవో సత్యనారాయణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 475 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**



**నార్సింగి, నవంబర్ 4, ప్రజాస్వరం :**
నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, ఐకేపీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రోహిత్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు ధర్నాలు చేసేంత వరకు వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు కారని, తమది ప్రజా ప్రభుత్వం రైతులు ప్రభుత్వం కాబట్టి కోతలు కాక ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతుల కోసం 475 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకోవడం జరుగుతుందని, రైతులు దళారులను నమ్మకుండా తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి, పంటకు గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ రకానికి 2320 రూ, బీ గ్రేడ్ రకానికి 2300, సన్న వడ్లను ఐదు వందల బోనస్ కూడా రైతులకు అందిస్తారని తెలిపారు. అనంతరం మహిళా భవనం కోసం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నార్సింగి తహశీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్, ఐకేపీ ఏపీఎం అశోక్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, నార్సింగి గ్రామ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పార్స సంతోష, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, అంచానూరి రాజేష్, శంకరంపేట్ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణాగౌడ్, లక్ష్మి నర్సింహులు, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.




# గడువులోగా దరఖాస్తు పూర్తి చేసుకోవాలి

**తూప్రాన్, నవంబర్ 3, ప్రజాస్వరం :**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటు హక్కును గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రులు, ఉపాధ్యాయుల దరఖాస్తులకు సమయం ఇంకా 3 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ఈ నెల 6వ తేదీతో మన ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ముగియనున్నందున తుప్రాన్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. సోమవారం హెల్ప్ లైన్ డెస్క్‌లో తుప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ తన ఓటును నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. తుప్రాన్ డివిజనల్ కేంద్రంలో ఉన్న పట్టభద్రులు తమ ఓటు నమోదుకై ఈ నెల 6వ తేదీ సాయంత్రం వరకు స్థానిక తహశీల్దార్ ఆఫీస్‌లో గాని, ఆర్డీవో ఆఫీస్‌లో గాని ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్స్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ‘రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు’

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



**గజ్వేల్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**
రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. సోమవారం సీపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోతున్నారన్నారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోయొద్దు

**రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి**



**దౌల్తాబాద్, నవంబర్ 4 ప్రజాస్వరం :**
రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యం కుప్పలకు ఢీకొని ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు తరచూ చూస్తున్నామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రోడ్లపై ఎవరూ ధాన్యం ఆరిబోయకూడదని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లమీద దాన్యం ఆరబోయడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయరాదన్నారు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయాల్లో అది గమనించక ప్రమాదాల బారినపడుతున్నారు. బావిదగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాల్లో ధాన్యం ఆరబోయడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దన్నారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని ద్విచక్ర వాహనదారులు తగిలి మృతి చెందుతున్నారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా ఆరబోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



# పకడ్బందీగా సమగ్ర సర్వే

**దౌల్తాబాద్ తహశీల్దార్ చంద్రశేఖరరావు**

**దౌల్తాబాద్, నవంబర్ 4 ప్రజాస్వరం :**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని దౌల్తాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సామాజిక రాజకీయ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని ఆ సర్వేలో పాల్గొనే అధికారులు ఎలాంటి పొరపాట్లు చేయకుండా వారికి కేటాయించిన కుటుంబాలను పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించాలన్నారు. ఒక్కొక్క అధికారికి 150 కుటుంబాలు కేటాయించడం జరిగిందని వారు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కుటుంబం నుంచి ఏరియా పరిధి పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. సర్వే నివేదిక ఫారంలో ఉన్న అంశాలను పూర్తిస్థాయిలో వాస్తవాలను సేకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే నిర్వహించడానికి అధికారులు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గిరిజ, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**తూప్రాన్, నవంబర్ 4, ప్రజాస్వరం :**
రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారం రోజుల క్రితమే అధికారులు ప్రారంభించిన కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, నాయకులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలను ప్రారంభించాలన్నారు. లేదంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఆయన వెంట రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



**దౌల్తాబాద్, నవంబర్ 4 ప్రజాస్వరం :**
మహిళలను ఆర్థిక శక్తిగా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం శిక్షణ ఇచ్చి రుణాలు మంజూరు చేస్తుందని సిద్దిపేట జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్టు మేనేజర్ నాన్‌ఫామ్ వాసుదేవ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం మహిళా సమైక్య భవనంలో ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దౌల్తాబాద్, రాయపోల్ మండల మహిళ సమాఖ్య లబ్ధిదారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మనిర్ భారత్ అభియాన్‌లో భాగంగా కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆల్ ఇండియా సెంట్రల్ ప్రయోజిత ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం ద్వారా లబ్ధి పొందిన దౌల్తాబాద్, రాయపోల్ రెండు మండలాల లబ్ధిదారులకు ఫుడ్ ప్రాసెసింగ గురించి ఉండాల్సిన ధ్రువ పత్రాలు మొదలగు వాటి గురించి అవగాహన కల్పించామన్నారు. అలాగే ఆర్థిక వనరులను సృష్టించుకుని గొప్ప ఆర్థిక శక్తులుగా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తయారుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి మొదలగు అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజు శిక్షణ కార్యక్రమాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఫోర్కాస్ట్ సెన్సిటివిటీ అండ్ అబ్జర్వేషన్ ఇంపాక్ట్ మేనేజర్ రఘువర్మ, ఐకేపీ ఏపీఎం యాదగిరి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని ఆరబెడితే చర్యలు తప్పవు

**దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్**



**దౌల్తాబాద్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**
దౌల్తాబాద్ మండల పరిధిలో గ్రామాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి వాహనదారుల మరణానికి కారణం కావద్దని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యం కుప్పలకు ఢీకొని ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు తరచూ చూస్తున్నామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రోడ్లపై ఎవరూ ధాన్యం ఆరిబోయకూడదని అన్నారు. రోడ్లమీద దాన్యం ఆరబోయడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయరాదన్నారు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదాల బారినపడుతున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం ఆరబోయడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దన్నారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని ద్విచక్ర వాహనదారులు తగిలి మృతి చెందుతున్నారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా ఆరబోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999

# మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్



# కీసరగుట్టలో మంత్రి కొండా సురేఖ పూజలు

**కీసర, నవంబర్ 4 (ప్రజా స్వరం) :**
కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ శివాలయాల్లో ప్రతి సోమవారం సామూహిక దీపోత్సవం కార్యక్రమం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో కీసరగుట్ట శివాలయంలో మంత్రి కొండా సురేఖ దీపారాధన చేసి.. పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఆలయ చైర్మన్ తటాకం నాగాలింగం శర్మ, ఆలయ పండితులు స్వాగతం పలికారు. మంత్రి కొండా సురేఖ మనవడితో పాటు గర్భాలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. శివ లింగానికి అభిషేకం చేయించారు. అనంతరం మహా మండపంలో స్వామి వారు తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు. 200 మంది మహిళలతో కలిసి సామూహిక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. సామూహిక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కుంకుమ, పసుపు, బొట్టు, జాకెట్, గాజులు అందజేశారు మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ సామూహిక దీపోత్సవంలో పాల్గొని కార్తీక దీపం వెలిగించాలని సూచించారు. కీసర గుట్ట ఆలయాన్ని త్వరలో అభివృది చేస్తామని ఆమె హామి ఇచ్చారు. కార్యక్రమంలో దేవాదాయ కమిషనర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కార్తీక మాసం ప్రత్యేక పూజలు



**మేడ్చల్, నవంబర్ 04 (ప్రజాస్వరం) :**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని శ్రీ దక్షాయణి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామున నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. స్వామి వారికి అభిషేకాలు, అర్చనలతో దర్శించుకున్నారు. శివ నామస్మరణతో ఆలయం మార్మోగింది. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంకాలం ఆకాశ దీపాన్ని కూడా వెలిగిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు కార్తిక్, అయ్యప్ప, భక్తులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి




**మేడ్చల్, నవంబర్ 04 (ప్రజాస్వరం) :**
మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలకు, కులమతాలకతీతంగా పండుగలు చేసుకోవాలని సూచించారు. యాదవులకు ఈ సదరు వేడుక ప్రధానమైనది వారి కుటుంబ పోషణకు ఆధారమైన పడి పశువులను అందంగా ముస్తాబు చేసి ఆడిపడటం వారి సంప్రదాయంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం




- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 4 (ప్రజా స్వరం) :**
వికారాబాద్, నవంబర్ 4(ప్రజా స్వరం): ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దెముల్ మండల్ పాషాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పూల్ సింగ్, ఓమ్లా నాయక్ తండాలో ఇటీవల మృతిచెందిన చెన్యానాయక్ కుటుంబాలను చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పరామర్శించారు. పూల్‌సింగ్ భార్యా, కుటుంబ సభ్యులు, చెన్యా నాయక్ భార్య సువాలీ బాయి, కుమారులు విఠల్‌నాయక్, రెవ్యానాయక్, రామ్సింగ్ నాయక్‌లను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాల వారికి మనోధైర్యాని ఇచ్చి కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. అలాగే ఇరు కుటుంబాల వారికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహులు, మారేపల్లి మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, నారాయణ్ గౌడ్, మంబాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, శ్రీనివాస్, యువ నాయకులు రఘు, సిద్ధూ, సంకేత్, కాంతు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

- 73 మంది అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్, నవంబర్ 4(ప్రజా స్వరం) :**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో పేకాట ఆడుతున్న వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి 9 కేసులు నమోదు చేశారు. అలాగే ఒక గంజాయి కేసు నమోదు చేసి 500 గ్రాముల గంజాయి కూడా సిజ్ చేశామన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వికారాబాద్, కొడంగల్, తాండూరు నియోజకవర్గాల్లో మొత్తం 9 పేకాట కేసులు నమోదు చేసి 73 మందిని అదుపులోకి తీసుకొని 1,98,780 రూపాయల నగదు, 55 సెల్ ఫోన్స్ సిజ్ చేశారు. ఒక గంజాయి కేసులో 500 గ్రామాల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట ఆడిన, ఇసుక, ప్రజా రైస్ అక్రమ రవాణాలు చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. అక్రమాల గురించి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులుకు సమాచారం అందించాలన్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌ను సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రూప్–3 పరీక్షలకు ఏర్పాట్లు

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్, నవంబర్ 4(ప్రజా స్వరం) :**
గ్రూప్3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రూప్3 పరీక్షకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్3 పరీక్షలు నిర్వహించేందుకు 31 కేంద్రాలను గుర్తించామన్నారు. వికారాబాద్‌లో 20, తాండూర్‌లో 11 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్‌లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్‌ల ఏర్పాట్లను చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశ అనంతరం జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలోని పరీక్ష పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమును అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్రకుమార్, అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్‌రెడ్డి సుధీర్, కలెక్టరేట్ ఏవో ఫరీనా ఖాతున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీలు పాల్గొన్నారు.



## అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్, నవంబర్ 4(ప్రజా స్వరం) :**
ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజావినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, ఆర్డీవో వాసు చంద్రలతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (132) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించాలని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు దొర్లకుండా చూడండి

**అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్, నవంబర్ 4 (ప్రజా స్వరం) :**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్‌లో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహించే క్రమంలో ఎన్యుమరేటర్లు సున్నితంగా ప్రవర్తించాలని ఆయన తెలిపారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ఇంటి యజమాని తెలిపిన వివరాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా పొందుపరచాలని ఆయన సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమవారం 4 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm

# ప్రేమోన్మాది కత్తితో దాడి

విద్యార్థిని చేతికి తీవ్రమైన గాయం

పరారైన యువకుడు

మెదక్ లో ఘటన



**మెదక్, నవంబర్ 4 (ప్రజా స్వరం) :** పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థిని పై ప్రేమోన్మాది కత్తి తో దాడి చేసిన సంఘటన మెదక్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన దివ్య వాణి మెదక్ డిగ్రీ కళాశాల లో ఓపెన్ పరీక్షకు వచ్చింది. మెదక్ పట్టణం అవుసుల పల్లి లోని అమ్మమ్మ వద్ద ఉంటూ పరీక్ష రాస్తుంది. అదే క్రమంలో ఉదయం పరీక్ష రాసేందుకు వెళ్తున్న దివ్య వాణినీ బెంగళూర్ కు చెందిన చేతన్ అనే యువకుడు కొంత కాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు తెలిసింది. ఆ యువకుడి ప్రేమను విద్యార్థిని అంగీకరించలేదన్న కోపం తో పరీక్షకు వెళుతున్న దివ్య వాణి వద్ద కు వచ్చి ఆమె చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ పగలకొట్టి వెంట తీసుకు వచ్చిన కత్తి తో దాడి చేశాడు. వెంటనే తేరుకున్న యువతి అడ్డుకునేందుకు ప్రయత్నించడం తో కత్తి చేతి పై కోసింది. దీనితో విద్యార్థిని చేతిలో నుండి తీవ్ర రక్తస్రావం వస్తుండడంతో స్థానికులు చూసి కారులో ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన చేతన్ అనే యువకుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జవాబు చెప్తావా ఢిల్లీ బాబు



మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్

330 రోజులు ముగిశాయి

ఏడాది నిండటానికి 35 రోజులే


ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ను నిలదీసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. వంద రోజుల్లో ప్రతి గ్యారెంటీ నెరవేరుతందని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని హెచ్చరించారు. ఇప్పటి వరకు 330 రోజులు ముగిశాయని, ఏడాది నిండడానికి ఇంకా 35 రోజులే మిగిలిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

చెప్పిన హామీలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలాయని, చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటల య్యాయని మండిపడ్డారు. ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్‌తో మూసీ సర్కార్ పబ్బం గడిపిందని విమర్శించారు. ఈ ప్రజా పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు తప్ప చెప్పుకోవడానికి ఏమున్నదని ప్రశ్నించారు.

**మోసగాళ్లకు ...**

- "వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ" అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్.
- మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది!
- ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది-2 లక్షల జాబ్ లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది – ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది – పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది-నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు ఆడబిడ్డలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది-పెంచి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది- ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది –కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది – తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే – చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే.
- ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్ తో పబ్బం గడిపిన మూసి సర్కార్. ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వ కారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్ప?
- జవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# డిసెంబర్ 4న నాగచైతన్య, శోభితా పెళ్లి

2న సంగీత్, 3న మెహిందీ

10న రిసెప్షన్

**సినిమా:** టాలీవుడ్ స్టార్ నటుడు అక్కినేని నాగచైతన్య త్వరలో రెండో వివాహం చేసుకోబోతున్న విషయం తెలిసిందే. సమంతతో విడాకుల అనంతరం నటి శోభితా ధూళిపాళ్లతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇటీవలే వీరిద్దరి నిశ్చితార్థం కూడా పూర్తయింది. ఇక డిసెంబర్ 4వ తేదీన వీరు గ్రాండ్‌గా వివాహం చేసుకోబోతున్నట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. డిసెంబర్ 2వ తేదీన సంగీత్, మూడో తేదీన మెహందీ, నాలుగో తేదీన పెళ్లి జరగనున్నట్లు తెలిసింది. డిసెంబర్ 10న గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా ఏర్పాటు చేసినట్లు టాక్.

# మహారాష్ట్ర డీజీపీపై బదిలీ వేటు

తక్షణం ఆదేశాలు అమలులోకి వస్తాయన్న కేంద్ర ఎన్నికల సంఘం

సీనియర్ ఐపీఎస్ అధికారికి డీజీపీగా బాధ్యతలు అప్పగించాలని ఆదేశం



**ముంబయి :** ఎన్నికలకు ముందు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. డీజీపీ రశ్మీ శుక్లాను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. తక్షణం ఆదేశాలు అమలులోకి వస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కాంగ్రెస్ సహా రాజకీయ పార్టీల ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది. రశ్మీ శుక్లా స్థానంలో వివేక్ ఫన్సాల్కర్‌కు తాత్కాలిక డీజీపీగా బాధ్యతలు అప్పగించారు. రశ్మీ శుక్లా స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారికి డీజీపీగా బాధ్యతలు అప్పగించాలని ఎన్నికల సంఘం మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

**ముగ్గురు ఐపీఎస్ జాబితా పంపాలి**

డీజీపీ నియామకం కోసం మంగళవారం మధ్యాహ్నంలోగా ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన జాబితాను పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఈసీ రాజీవ్ కుమార్ అధికారులు నిష్పక్షపాతంగా ఉండడంతో పాటు విధులను నిర్వర్తించే సమయంలో పక్షపాతంగా కనిపించకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అక్టోబర్ 259న రాజీవ్ కుమార్ మహారాష్ట్రలో రాజకీయ ప్రేరేపిత నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ రశ్మీ శుక్లాను ఆదేశించారు. ఇటీవల ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య రాజకీయంగా సంచలనం సృష్టించింది. అక్టోబరు 12న బాంద్రా ఈస్ట్‌లో ముగ్గురు ముష్కరులు ఆయనను కాల్చి చంపిన విషయం తెలిసిందే.

ఏపీ కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి

# తప్పిన ప్రమాదం

ఓవర్ టెక్ చేయబోయి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన కారు

సూర్యాపేట జిల్లాలో ఘటన



**సూర్యాపేట, ప్రజాస్వరం :** ఆంధ్ర ప్రదేశ్ కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణీ ప్రసాద్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ వాహనాన్ని ఓవర్‌టెక్ చేయబోయి ప్రమాదవశాత్తు పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. అయితే, ప్రమాదం నుంచి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. దీంతో భారీ ప్రమాదం తప్పినట్లయ్యింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సంఘటన జరిగిన తీరు గురించి ఆరా తీశారు. ఆమెను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా.. వాణీ ప్రసాద్ మొన్నటి వరకు తెలంగాణ కేడర్‌లో కొనసాగగా.. కేంద్ర ప్రభుత్వం ఆమెను ఏపీ కేడర్‌కు కేటాయించిన విషయం తెలిసిందే.

# ఏపీ టెట్ ఉత్తీర్ణత 50.79 శాతం

ఫలితాలు విడుదల

1,87,256 మంది అర్హత

త్వరలో 16,347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ

AP - TET

**అమరావతి, ప్రజాస్వరం:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 50.79 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల కోసం https://cse.ap.gov.inలో చూడవచ్చు. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా, 3,68,661 మంది హాజరయ్యారు. ఇందులో 1,87,256 మంది అర్హత సాధించారు. ఇటీవల ప్రాథమిక కీ, రెస్పాన్స్‌షీట్‌లను విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం అక్టోబర్ 29న ఫైనల్ కీ విడుదల చేసిన విషయం తెలిసిందే. త్వరలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించనున్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధ్యాయ విద్య మండలి నిబంధనల ప్రకారం, ప్రకారం ఒకటి నుంచి 8వ తరగతి వరకు బోధించాలంటే తప్పనిసరిగా టెట్‌లో అర్హత సాధించాలి. ఉపాధ్యాయ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్–1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించే ఎస్జీటీ పోస్టులకు, పేపర్–2కు అర్హత సాధించిన అభ్యర్థులు 6 నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. టెట్‌కు డీఎస్సీలో 20 శాతం వెయిటేజీ ఇస్తున్న విషయం తెలిసిందే.



ధాన్యం కొనుగోలు చేయాలని

# రోడ్డెక్కిన రైతులు

**చిన్న శంకరం పేట నవంబర్ 4 (ప్రజాస్వరం) :** 20 రోజుల నుండి ధాన్యం తీసుకువచ్చి కొనుగోల కేంద్రాల వద్ద ఉంచిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా .. ధాన్యం మాత్రం సేకరించడం లేదని ఆగ్రహించిన రైతన్నలు చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో మెదక్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని చెప్తున్న ప్రభుత్వం మిల్లర్లకు వత్తాసు పలికే విధంగా పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నష్టం జరిగే విధంగా ప్రభుత్వం చూస్తుందని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి 20 రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. సుమారు గంటపాటు రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి వారిని శాంతింప చేసి ఆందోళన విరమింప చేశారు.

# అవమానాలను ఎదుర్కొంటున్నాం

పదేళ్లు సర్వశక్తులు ఒడ్డిన కార్యకర్తలు

వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలి

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**హైదరాబాద్, ప్రజాస్వరం: కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ఎంతో కష్టపడ్డాం. కాంగ్రెస్ పార్టీలో చేరే ఎమ్మెల్యేల కోసం పాత వారిని పక్కన పెట్టకండని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని పవర్‌లోకి తీసుకురావడానికి కష్టపడితే నేడు నోటికాడ పళ్లెం లాక్కున్నట్లు అయింది మా పరిస్థితి అన్నారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా కూడా.. అవమానాలు ఎదుర్కొంటునే ఉన్నామన్నారు. పది సంవత్సరాలు సర్వశక్తులు ఒడ్డిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉండాలన్నారు.**

కాగా, తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను జీవన్‌రెడ్డి మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నప్పటికి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని తప్పుబట్టారు. అంతేకాదు పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు ఆయన లేఖ రాసిన విషయం తెలిసిందే.

# నేను అవమానించలేదు

అంతఃపురంలో మహిళలకు సేవ చేసేందుకు తమిళనాడుకు వచ్చారని కామెంట్స్

ఈ వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన కస్తూరి



**చెన్నై:** తాను తెలుగు వారిని అవమానించలేదని నటి కస్తూరి స్పష్టం చేశారు. తమిళనాడులో ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అక్కడ స్థిరపడిన తెలుగు వారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వైరలైన విషయం తెలిసిందే. ఆ కామెంట్స్‌పై విమర్శలు ఎదురుకావడంతో క్లారిటీ ఇస్తూ ఆమె పోస్ట్‌లు పెట్టారు.'తెలుగు నా మెట్టినిల్లు. తెలుగు వారంతా నా కుటుంబం. ఇది తెలియనివారు నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు. తెలుగు వారు ఎంతోమంది నాపై ప్రేమాభిమానాలు చూపిస్తున్నారు. తమిళ మీడియాలో నా కామెంట్స్‌ను వక్రీకరిస్తూ వస్తోన్న వార్తలను తెలుగు ప్రజలు నమ్మొద్దని కోరుతున్నా. డీఎంకే పార్టీ నా కామెంట్స్‌ను వక్రీకరిస్తోంది. ఇలా నాపై నెగెటివిటీ తీసుకొచ్చి నన్ను బెదిరించే ప్రయత్నం చేస్తోంది. నేను తెలుగు వారికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ విష ప్రచారం చేస్తోంది' అని కస్తూరి తన పోస్ట్‌లలో పేర్కొన్నారు. తాజాగా ఓ రాజకీయ ప్రసంగంలో కస్తూరి మాట్లాడుతూ.. 300 ఏళ్ల క్రితం అంతఃపురంలో మహిళలకు సేవ చేసేందుకు తెలుగు వారు తమిళనాడుకు వచ్చారని ఆమె కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలు అటు తమిళనాట, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

20 మంది మృతి

**ఉత్తరఖండ్:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అల్మోరాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడింది. దీంతో 20మంది ప్రయాణికులు మృతిచెందగా, మరో 20మంది తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఓవర్‌లోడ్ కారణంగా బస్సు లోయలో పడి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను ఎయిర్‌లిఫ్ట్ చేయాలని సూచించారు.

# మెట్రోలో సాంకేతిక సమస్య

**హైదరాబాద్, ప్రజాస్వరం:** మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో రైళ్లు ఆలస్యంగా నడిచాయి. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఎల్బీనగర్‌మియాపూర్ మెట్రో మార్గంలో సాంకేతిక సమస్య కారణంగా రైళ్లు నెమ్మదిగా నడిచాయి. విద్యుత్ ఫీడర్ ఛానల్‌లో సాంకేతిక సమస్య వచ్చిందని మెట్రో అధికారులు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడంతో అరగంట తర్వాత రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. రైళ్ల ఆలస్యంతో స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగింది.



# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

**Bullet Edition**

సోమవారం 4 నవంబరు 2024 | www.prajaaswaramdaily.com | 4 pm


## రియాద్‌లో ఐపీఎల్ 2025?




**ఈనెల 24, 25వ తేదీల్లో ఆక్షన్**

ముంబయి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ రిటెన్షన్ ఇప్పటికే ముగిసింది. ఫ్రాంచైజీలు గరిష్ఠంగా ఆరుగురిని రిటైన్ చేసుకున్నాయి. అలాంటి జట్లకు రైట్ టు మ్యాచ్ ఆప్షన్ ఉండదు. మిగిలిన జట్టు సభ్యులను మెగా వేలంలో కొనుగోలు చేయనున్నాయి. వచ్చే మూడేళ్ల కాలానికి ఆటగాళ్లను దక్కించుకుంటాయి. అయితే, ఈ మెగా వేలం ఎప్పుడు? ఎక్కడ? నిర్వహిస్తారనేది ఆసక్తికరంగా మారింది. దుబాయ్ వేదికగా క్రితం సారి వేలం పాట జరిగింది. ఈసారి మాత్రం సౌదీ అరేబియా రాజధాని రియాద్ వేదికగా నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆక్షన్‌ను నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించే ఛాన్స్ ఉందని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. అయితే, అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

రియాద్‌లో మధ్యాహ్నం సమయంలో వేలం నిర్వహిస్తారని సమాచారం. ఈసారి ఐపీఎల్ మెగా వేలంపై ఆసక్తి పెరిగిపోవడానికి కారణం భారత స్టార్లు ఉండటమే. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, సిరాజ్ తదితరులు తమ లక్‌ను పరీక్షించుకోనున్నారు. దూకుడు మీదున్న రిషభ్‌ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపైనే అభిమానుల దృష్టి ఉంది. వేలంలో భారీ మొత్తం అతడే సొంతం చేసుకుంటాడనే అంచనాలు ఉన్నాయి

## తెలంగాణ
# టెట్ నోటిఫికేషన్ విడుదల



**నవంబరు 5 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**జనవరి 1 నుంచి 20 వరకు ఆన్ లైన్ పరీక్ష**

హైదరాబాద్, ప్రజాస్వరం: తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. 2025 జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో పేర్కొంది. ఈ సంవత్సరం మే 20వ తేదీ నుంచి జూన్ 2 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో టెట్‌కు నవంబరులో నోటిఫికేషన్ జారీ చేసి జనవరిలో పరీక్షలు జరుపుతామని గత ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సమయంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది.

**వీరు కూడా అర్హులు..**

టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా...జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

# 2028లో బీజేపీదే అధికారం

**సీఎం హామీలకు విలువేది?**
**ఇవి అవకాశవాద రాజకీయాలు**
**కేంద్రమంత్రి బండి సంజయ్**

**అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ పై వ్యతిరేకత**



హైదరాబాద్, ప్రజాస్వరం : తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. బీజేపీ పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

**మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గం**

రాష్ట్రంలో మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గమని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మాజీ సర్పంచ్ కుటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## 8న సీఎం రేవంత్‌రెడ్డి
# పాదయాత్ర

**ఆరోజే తన జన్మదినం యాద్రాద్రిలో పూజలు**

**మూసీ పరివాహక ప్రాంతంలో యాత్ర చేసే చాన్స్**

**భువనగిరి నుంచి వలిగొండ వైపుగా సాగుతుందని కూడా ప్రచారం..?**

**ఆలేరు నియోజకవర్గాల వైపులైన్లకు శంకుస్థాపన**

హైదరాబాద్, ప్రజాస్వరం: ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. మంత్రి కోమటిరెడ్డితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు చర్చించారు.

## భట్టి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం
# సమావేశం

హైదరాబాద్, ప్రజాస్వరం: నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఖజానాకు అదనపు నిధుల సమీకరణపై సమావేశంలో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో ఉపసంఘం చర్చలు సాగాయి.



## మిథున్ చక్రవర్తి
# మొదటి భార్య కన్నుమూత

వాషింగ్టన్ : బాలీవుడ్ సీనియర్ నటుడు, రాజకీయవేత్త మిథున్ చక్రవర్తి మొదటి భార్య హెలెనా ల్యూక్ అమెరికాలో కన్నుమూశారు. ప్రముఖ నృత్యకారిణి, నటి కల్పనా అయ్యర్ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. నవంబరు 3న హెలెనా ల్యూక్ తుదిశ్వాస విడిచినట్టు కల్పనా అయ్యర్ నిర్ధారించారు. అయితే, ఆమె మరణానికి గల కారణం తెలియరాలేదు. హెలెనా ల్యూక్ తో మిథున్ చక్రవర్తి వివాహ బంధం కేవలం నాలుగు నెలల పాటే కొనసాగింది. 1979లో వీరి పెళ్లి జరగ్గా, అదే ఏడాది విడిపోయారు. ఆ తర్వాత హెలెనా ల్యూక్ అమెరికా వెళ్లిపోయి, అక్కడే విమానయాన రంగంలో స్థిరపడ్డారు.



హెలెనాతో విడిపోయిన అనంతరం మిథున్ చక్రవర్తి... 1979లోనే మరో నటి యోగితా బాలిని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం కలగగా, మరొకరిని దత్తత తీసుకున్నారు. మిథున్ మొదటి భార్య హెలెనా ల్యూక్ బాలీవుడ్ లో అమితాబ్ బచ్చన్ సరసన 'మర్ద్' చిత్రంలో నటించారు. ఆ చిత్రంలో ఆమె బ్రిటన్ రాణి పాత్ర పోషించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు
# రద్దు చేయాలి

**రైతులకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దుతు**

జోగులాంబ గద్వాల, ప్రజాస్వరం: ప్రజల ప్రాణాలను కబలించే ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనాల మధ్య ఫ్యాక్టరీ ఏర్పాటుతో ఫ్యాక్టరీ వ్యర్థాల వల్ల గాలి, నీరు కలుషితమవుతాయని, పంటలు పండక రైతులు వలసలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. పచ్చని పంటలు పండిస్తూ సంతోషంగా జీవిస్తున్న కుటుంబాల్లో ఫ్యాక్టరీతో అంధకారం అలుముకుంటుం దన్నారు. వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కాగా, రైతులు చేపట్టిన ఆందోళనకు మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు పలికారు. రైతుల తరపున ఉద్యమిస్తామని హామీ నిచ్చారు.

## పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై
# కారు బోల్తా




**భారీగా ట్రాఫిక్ జామ్**

హైదరాబాద్ : విద్యుత్ స్తంభాన్ని ఢీకొని రాజేంద్రనగర్ పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. కారు రోడ్డుకు అడ్డంగా బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్టీసీ బస్సు
# బోల్తా



**పలువురికి గాయాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘటన**

యాదాద్రి భువనగిరి : ఆర్టీస బస్సు బోల్తాపడటంతో పలువురు డ్రైవర్‌తో పాటు పలువురు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం బొర్రలగూడెం వద్ద హైవే పై చోటు చేసుకుంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను చౌటుప్పల్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భారీ నష్టాల్లో సూచీలు



**రూ.6లక్షలకోట్ల మదుపరుల సంపద ఆవిరి**

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్టపోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించనుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా.. ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం గమనార్హం.

సెన్సెక్స్ ఉదయం 79,713.14 (క్రితం ముగింపు 79,724.12) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 78,232.60 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 941.88 పాయింట్ల నష్టంతో 78,782.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 309 పాయింట్ల నష్టంతో 23,995.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.11 స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2753 డాలర్ల వద్ద కొనసాగుతోంది.